క్లుప్తంగా

ఎరువుల గోదాం తనిఖీ



బోధన్: సాలూర మండలంలోని జాడీజమాల్ పూర్ సొసైటీ గోదామును మంగళవారం స్థానిక తహసీల్దార్ శశిభూషణ్, ఏఈవో శ్వేతలు పరిశీలించారు. గోదాంలో ఎరువుల నిల్వలు, స్టాక్ రిజిస్టర్‌లు తనిఖీ చేశారు. రాబోయే వర్షాకాలం సీజన్ పంటల సాగు నేపథ్యంలో రైతుల అవసరాల మేరకు ఎరువుల నిల్వల పరిస్థితిని పరిశీలించారు. సొసైటీ కార్యదర్శి రామకృష్ణ, తదితరులు ఉన్నారు.

గంగపుత్రుల సమస్యలు పరిష్కరించాలి

డొంకేశ్వర్(ఆర్మూర్): నిజామాబాద్ జిల్లాలో నెలకొన్న గంగపుత్రుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ఫిషరీష్ చైర్మన్ మెట్టు సాయి కుమార్‌ను మత్స్యకార సంఘాల నాయకులు కోరారు. మంగళవారం హైదరాబాద్‌లో ఆయన్ను కలిసి సమస్యలు విన్నవించారు. మత్స్య సహకార సంఘాలు రూ.500 డీడీల రూపంలో చెల్లించి ఐదేళ్లకోసారి రెన్యువల్ చేసుకోవాలని, ఎక్కువ డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదని చైర్మన్ తెలిపారు. త్వరలోనే చేప పిల్లల పంపిణీకి సంబంధించిన విధి విధానాలు ఖరారు అవుతాయన్నారు. కాంగ్రెస్ పార్టీ ఫిషరీష్ చైర్మన్ బోర్గాం శ్రీనివాస్, డీఎఫ్‌సీఎస్ చీఫ్ ప్రమోటర్ కస్స శ్రీనివాస్, నగర గంగపుత్ర సంఘం ఉద్యోగులు పల్లికొండ అన్నయ్య, నాయకులు సాయిబాబా ఉన్నారు.

గౌరవ వేతనం చెల్లించండి



బాల్కొండ: కుల గణన సర్వే చేపట్టిన ఉపాధ్యాయులకు గౌరవ వేతనం చెల్లించాలని ఉపాధ్యాయులు మంగళవారం మెండోరా మండల కేంద్రంలో ఆర్మూర్ ఆర్డీవో రాజుగౌడ్‌కు వినతి పత్రం అందజేశారు. మండల కేంద్రంలో కొనసాగుతున్నా ఉపాధ్యాయుల శిక్షణను ఆర్డీవో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు కలిసి వినతి పత్రం అందించారు. ఏడు నెలలు గడుస్తున్నా ఇప్పటికీ చెల్లించకపోవడం బాధాకరమని తెలిపారు. స్పందించిన ఆర్డీవో ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీచ్చారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులు రమేశ్, శ్రీనివాస్, మోహన్, రఘు, నర్సింలు, ప్రభాకర్ పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

బాల్కొండ: కిసాన్‌నగర్‌లో మంగళవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. వైద్యురాలు ప్రవళిక కంటి సమస్యలు ఉన్న వారికి పరీక్షలు చేశారు. మోతి బిందు సమస్య ఉన్న వారిని గుర్తించి కంటి ఆపరేషన్ కోసం ఆర్మూర్ లయన్స్ ఆస్పత్రికి తరలించారు. ప్రతి మంగళవారం శిబిరం ఉంటుందని లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ చాకు లింగం తెలిపారు.

రికవరీ ఫోన్ల అందజేత

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోయిన సెల్‌ఫోన్లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా కనిపెట్టి బాధితులకు అందజేసినట్లు ఎస్‌హెచ్‌వో సత్యనారాయణగౌడ్ తెలిపారు. మొత్తం రాజనర్సయ్య, మొహమ్మద్ సల్మాన్, సురేష్, మొగులాల, శ్రీధర్‌లకు చెందిన ఫోన్లను రికవరీ చేసి అందించారు. ఎవరైనా ఫోన్లు పోగొట్టుకుంటే పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయాలన్నారు.

చెత్త ఇలా.. నీరు ప్రవహించేదెలా..?



బాల్కొండ: మండల కేంద్రంలోని జాతీయ రహదారి– 44 బైపాస్ రోడ్డు పక్కన నిర్మించిన డ్రెయినేజీల్లో చెత్త, పూడిక భారీగా పేరుకు పోయింది. బాల్కొండ, ముప్కాల్, నల్లూర్, మెండోరా మండలంలో బుస్సాపూర్, పోచంపాడ్, చాకిర్యాల్ , దూదిగాం గ్రామాల్లో జాతీయ రహదారికి అనుబంధంగా బైపాస్ రోడ్డు నిర్మించారు. ఆయా గ్రామాల వద్ద వంతెనల నిర్మాణం చేపట్టారు. అక్కడ వర్షపు నీరు పోవటానికి ఇరువైపులా సీసీ డ్రెయినేజీలను నిర్మించారు. కాని వాటి నిర్వహణ మరిచారు. ఫలితంగా తేలిక పాటి వర్షాలకే డ్రెయినేజీలు నిండిపోతున్నాయి. రానున్న వర్షకాలంలో పరిస్థితి ఏంటని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. హైవే అధికారులు స్పందించి వెంటనే చెత్తను తొలిగించేలా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

బోధన పద్ధతులను మెరుగుపరుచుకోవాలి



బోధన్ పట్టణ కేంద్రంలో.. ఎంఈవో నాగయ్య



వేల్పూర్‌లో ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంఈవో రేణుక



కోటగిరిలో.. ఎంఈవో శంకర్



బోధన్: హాజరైన ఎస్జీటీలు



సాలూరలో.. ఎంఈవో రాజీ మంజూష



ఆర్మూర్‌లో.. ఎంఈవో రాజాగంగారాం

ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు బోధనా పద్ధతులను మెరుగు పరుచుకోవాలని ఎంఈవో సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయులకు పలు మండల కేంద్రాల్లో ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాలను వారు ప్రారంభించి మాట్లాడారు. బోధన పద్ధతులలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఇస్తున్న శిక్షణను పూర్తిగా నేర్చుకొని విద్యార్థులను మరింత ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలని సూచించారు. డీఆర్‌పీలు అందించే విషయాలను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిక్షణలో గుర్తించిన విషయాలను తరగతి గదిలో అమలు చేయాలన్నారు. విద్యార్థులు చదువులో రాణించేందుకు, ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు శిక్షణను వినియోగించుకునాలని పేర్కొన్నారు. – సాక్షి నెట్‌వర్క్



రెంజల్‌లో.. ఎంఈవో ఆంజనేయులు



ఆలూర్‌లో..ఎంఈవో మేస నరేందర్



బాల్కొండలో.. ఎంఈవో రాజేశ్వర్

న్యాయవాదుల సమస్యలు పరిష్కరించాలి



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న న్యాయవాదులు

బోధన్: తమ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డిని సోమవారం రాత్రి పట్టణ కేంద్రంలోని లయన్స్ కంటి ఆస్పత్రి ఆడిటోరియంలో బోధన్ న్యాయవాదుల కో–ఆపరేటివ్ హౌజింగ్ సొసైటీ అధ్యక్షుడు ఎం.గంగారెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాములు, న్యాయవాదులతో కలిసి విన్నవించారు. ముఖ్యంగా న్యాయవాదులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని భరోసా ఇచ్చారని న్యాయవాదుల ప్రతినిధులు మంగళవారం తెలిపారు. ఎమ్మెల్యేను న్యాయవాదులు సన్మానించారు. సీనియర్ న్యాయవాదుల నర్సింహారెడ్డి, గోపాల్‌రెడ్డి, సీహెచ్‌వీ హన్మంత్‌రావు, టీపీసీసీ డెలిగేట్ బి, గంగాశంకర్ తదితరులు పాల్గొన్నారు.

జీలుగ విత్తనాల పంపిణీ

వేల్పూర్: పడగల్ సొసైటీలో మంగళవారం రాయితీపై జీలుగ విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. సొసైటీ చైర్మన్ హన్మంత్‌రెడ్డి, మా జీ ఉపసర్పంచ్ యాల్ల శ్రీనివాస్‌రెడ్డి, మాజీ డై రెక్టర్ బ్యాగరి పుణ్యరాజ్, ఏఈవో సాయిరాం, కార్యదర్శి మోహన్, రాజు, రవీందర్‌యాదవ్, కొండరాజు, బాలకృష్ణ, భూమేష్, రైతులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వెంటనే ప్రారంభించాలి

● బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో



సాలూరలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న బోధన్ సబ్ కలెక్టర్

బోధన్: ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులు తమ ఇళ్ల నిర్మాణాలను వెంటనే ప్రారంభించాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో సూచించారు. మంగళవారం సాలూర మండల కేంద్రంలో లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణ పనులకు సబ్ కలెక్టర్ భూమిపూజ చేసి ప్రారంభించారు. అనంతరం మండల పరిషత్తు కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. తహసీల్దార్ శశిభూషణ్, ఎంపీడీవో శ్రీనివాస్, సొసైటీ చైర్మన్ అల్లె జనార్దన్, ఏఎంసీ డైరెక్టర్ సంగెపు భూమయ్య, జీపీ కార్యదర్శి ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత అల్లె రమేష్, నాయకులు కేజీ గంగారాం, రాహుల్ లక్ష్మణ్, సాయరెడ్డి పాల్గొన్నారు.

మున్సిపల్ వార్డుల్లో సబ్ కలెక్టర్ పరిశీలన

బోధన్ మున్సిపల్ 14,15 వార్డుల్లో సబ్ కలెక్టర్ వికాస్ మహతో పర్యటించారు. లబ్ధిదారుల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ స్థలాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. మున్సిపల్ కమిషనర్ వెంకటనారాయణ, ఏఎంసీ డైరెక్టర్ ఎంబెల్లి గంగారాం, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పాషా మోహినొద్దీన్, మాజీ కౌన్సిలర్లు తూము శరత్‌రెడ్డి, దాము పాల్గొన్నారు.

సొంతింటి కల సాకారమే కాంగ్రెస్ లక్ష్యం

● బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



నవీపేటలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, నాయకులు

నవీపేట: నిరుపేదల సొంతింటి కల సాకారమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. నవీపేటతో పాటు మండలంలోని నాడాపూర్, జన్నేపల్లి, సిరన్‌పల్లి, నాగేపూర్, మద్దెపల్లి గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఆయన మంగళవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన సమావేశాలలో ఆయన మాట్లాడారు. గత పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్‌ఎస్ ప్రభుత్వం నిరుపేదలకు సొంతిళ్లు ఇవ్వలేదని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ హయాంలో పంపిణీ చేసిన ఇంటి స్థలాలకు నిధులు మంజూరు చేయలేదని, మళ్లీ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇంటి నిర్మాణానికి నిధులు మంజూరు చేసిందన్నారు. ప్రభుత్వం అందించే రుణాలు సరిపోకపోతే డ్వాక్రా సంఘాలలో అదనపు రుణాలను పొందాలని సూచించారు. ఎవ్వరికీ నయా పైసా కమీషన్ ఇవ్వొద్దని సూచించారు. ఎవరైనా డబ్బుల డబ్బుల కోసం వేధిస్తే తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు. రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్, జిల్లా నాయకులు నాగేష్‌రెడ్డి, మానాల మోహన్ రెడ్డి, మండల నాయకులు శ్రీనివాస్‌గౌడ్, రాజేంద్ర కుమార్‌గౌడ్, గోవర్ధన్‌రెడ్డి, కిషన్‌రావ్, సంజీవ్‌రెడ్డి, సాయరెడ్డి, భగవాన్, గోపాల్, గంగాధర్, విజయ్, మూస, బాబు, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చౌల్ సందీప్, కార్యదర్శిగా సునీల్, కోశాధికారిగా అజీమ్, ఉపాధ్యక్షుడిగా జానా రమేష్, జాయింట్ సెక్రటరీగా చక్రధర్, ఈసీ మెంబర్‌లుగా చేతన్, సామ మురళీలు ఎన్నికయ్యారు.

ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే రైతులకు ఇక్కట్లు



ఆర్మూర్: కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం సేకరించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్య ధోరణి కారణంగా రైతులు ఇక్కట్ల పాలవుతున్నారని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకుడు నూతుల శ్రీనివాస్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్మూర్ పట్టణ శివారు పిప్రి రోడ్డులో గల ధాన్యం కుప్పలను మంగళవారం ఆయన పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. భారీ వర్షాలు పడుతున్నాయని, త్వరగా కొనుగోళ్లు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులు సాయి, రాజన్న, భూమేష్, నర్సయ్య, చిట్టి, భాజన్న తదితరులున్నారు.

పాలకులకు ప్రజలే గుణపాఠం చెబుతారు



బోధన్ సబ్ కలెక్టర్ ఆఫీస్ ఎదుట ఆందోళన చేస్తున్న కార్మిక సంఘాల నేతలు, కార్మికులు

బోధన్: ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తే ప్రజలే వారికి తగిన గుణపాఠం చెబుతారని వామపక్ష కార్మిక సంఘాల జిల్లా, డివిజన్ ప్రతినిధులు అన్నారు. కేంద్ర కార్మిక సంఘాల ఐక్యకార్యాచరణ కమిటీ పిలుపు మేరకు మంగళవారం బోధన్ సబ్ కలెక్టర్ ఆఫీసులో వామపక్ష కార్మిక సంఘాల అధ్వర్యంలో నాయకులు, కార్మికులు నిరసన ధర్నా చేపట్టారు. అనంతరం సబ్ కలెక్టర్ ఆఫీస్‌లో అధికారికి వినతి పత్రం అందించారు.

ఆర్మూర్ తహసీల్ ఎదుట..

ఆర్మూర్: ఆర్మూర్ తహసీల్ కార్యాలయం ఎదుట కేంద్ర ప్రభుత్వ కార్మిక విధానాలకు వ్యతిరేకంగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. నాయకులు బాబురావు, కుతాడి ఎల్లయ్య, శివాజీ, ముత్తన్న, సుధాకర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సమాన పనికి సమాన వేతనం

వర్ని: సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించి, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం వర్నిలో గ్రామపంచాయతీ కార్మికులు అర్ధ నగ్న ప్రదర్శన నిర్వహించి, నిరసన చేపట్టారు. జీపీ యూనియన్ మండలాధ్యక్షులు సాయిలు, ప్రధాన కార్యదర్శి లింగం, మారయ్య, పోశెట్టి, పీరయ్య, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

కళ్లు, చెవులు, నోరు మూసుకొని నిరసన

రుద్రూర్: ప్రభుత్వానికి తమ సమస్యలను ఎన్నిసార్లు విన్నవించుకున్నా కళ్లతో చూసి, చెవులతో విని, నోరు మెదపడం లేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. రుద్రూర్ ఫుడ్ అండ్ సైన్స్ టెక్నాలజీ కళాశాల ప్రధాన గేటు వద్ద మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో కళ్లు, చెవులు, నోరు మూసుకొని నిరసన చేపట్టారు. నేతలు నన్నేసాబ్, మహమ్మద్ రఫీఖ్, రవీందర్, గంగాధర్, ఖాజా, ఉమా, విజయ, ఫర్హానా, భూమవ్వ పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి

వర్ని/రుద్రూర్: బాన్సువాడ పట్టణంలో వర్ని, కోటగిరి, పోతంగల్, రుద్రూర్ మండలాల లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి మంగళవారం అందజేశారు. అలాగే పలువురు లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు, వర్ని మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్ బాబా, తహసీల్దార్ సాయిలు, మాజీ జెడ్పీటీసీ రణజా నాయక్, వర్ని సొసైటీ మాజీ అధ్యక్షుడు వీర్రాజు, నాయకులు గిరి, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు..

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ పట్టణంలోని 19వ వార్డులో అనారోగ్యానికి గురై ఆస్పత్రి పాలైన పద్మకు రూ.60 వేల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కును యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్ అగర్వాల్ అందజేశారు. కార్యాక్రమంలో మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ సడక్ వినోద్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కుద్వాన్‌పూర్‌లో..

నందిపేట్(ఆర్మూర్): కుద్వాన్‌పూర్ గ్రామానికి చెందిన బోండ్ల స్వప్న అనే మహిళకు రూ.25 వేల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును కాంగ్రెస్ నేతలు అందజేశారు. ఆర్మూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బైండ్ల ప్రశాంత్, నాయకులు తుక్కన్న, తోట మహేష్, తాబ్రేష్ పాల్గొన్నారు.



చెక్కును అందజేస్తున్న కాంగ్రెస్ నేత విజయ్



కుద్వాన్‌పూర్‌లో చెక్కును అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ



తల్వేదలో భూమిపూజ చేస్తున్న నాయకులు



చేపూర్‌లో ఇళ్ల మంజూరు పత్రాలను అందజేస్తున్న నేతలు, ఎంపీడీవో బ్రహ్మనందం

నందిపేట్(ఆర్మూర్): తల్వేదలో మంగళవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి స్థానిక నాయకులు భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. డీసీసీ నాయకులు పిప్పెర సాయరెడ్డి, మాజీ సర్పంచు బొంకం గంగారెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం చేపూర్‌లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ మండల అధ్యక్షుడు సురకంటి చిన్నారెడ్డి, ఎంపీడీవో బ్రహ్మనందం మంజూరు పత్రాలను అందజేశారు. నాయకులు దాసరి శ్రీకాంత్, రామ్‌సన్, మాజీ ఎంపీటీసీ జన్నేపల్లి గంగాధర్, కె. శ్రీనివాస్, బి.రాజు తదితరులు పాల్గొన్నారు.

'ఇచ్చిన మాటను కాంగ్రెస్ నిలబెట్టుకుంది'



భూమిపూజ చేస్తున్న అధికారులు

ఆర్మూర్‌టౌన్: పేదలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం రూ.5 లక్షలు మంజూరు చేస్తామని ఇచ్చిన మాటను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుందని మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబాగౌడ్ అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని 1, 14వ వార్డులలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం భూమి పూజ చేశారు.మున్సిపల్ కమిషనర్ రాజు, నాయకులు ఇంతియాజ్, మురళి, వెంకట్‌రాంరెడ్డి, జిమ్మి రవి, చిట్టిరెడ్డి, భూపేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాల పరిశీలన

వేల్పూర్: పడగల్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను మండల హౌసింగ్ ఏఈ ప్రశాంత్ మంగళవారం పరిశీలించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు మార్కింగ్ ఇచ్చిన చోట పనులు ప్రారంభించిందీ లేనిదీ చూశారు. జీపీ కార్యదర్శి సజన్ ఉన్నారు.



పడగల్‌లో పనులను పరిశీలిస్తున్న ఏఈ ప్రశాంత్

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

పెర్కిట్(ఆర్మూర్): వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించినపుడే ప్రమాదాలు జరగకుండా ఉంటాయని ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. పెర్కిట్ సిటీ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం రక్ష స్వచ్ఛంద సేవా సంస్థల అధ్యక్షుడు ఖాందేశ్ శ్రీనివాస్ అధ్యక్షతన రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలు అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ఏసీపీ హాజరై మాట్లాడారు. వాహనాలు నడిపే వారు తప్పకుండా హెల్మెట్, సీటు బెల్టు ధరించాలన్నారు. అనంతరం ట్రాఫిక్ నిభందనలు పాటించాలని అందరితో ఎంవీఐ వివేకానంద రెడ్డి ప్రతిజ్ఞ చేయించారు. సంస్థ సభ్యులు పట్వారి తులసి కుమార్, ప్రవీణ్ పవార్, విద్యా గోపి, శ్రీకాంత్, గొనె శ్రీధర్, ఖాందేశ్ సత్యం, గంగాధర్, మీరా శ్రావణ్, సాయినాథ్, శరత్ తదితరులు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేయిస్తున్న అధికారులు

పింఛన్ కోసం ఆరేళ్లుగా ఎదురుచూపులు



రాచివార్ శ్రీనివాస్(దివ్యాంగుడు)

నవీపేట: ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయిన దివ్యాంగుడికి ఆరేళ్లుగా పింఛన్ అందడం లేదు. మద్దెపల్లికి చెందిన రాచివార్ శ్రీనివాస్ మేస్త్రీ పని చేసేవాడు. ఆరేళ్ల క్రితం ధర్మాబాద్‌కు వెళ్లి వస్తుండగా మార్గమధ్యలో గుర్తు తెలియని వాహనం వెనుక నుంచి ఢీకొనడంతో కాలికి తీవ్ర గాయమైంది. దీంతో వైద్యులు ఎడమకాలి మోకాలి పైభాగం వరకు తొలగించారు. ఏడాది తర్వాత మళ్లీ ప్రమాదం జరగడంతో రెండో కాలిని మోకాలి పైభాగం వరకు తొలగించారు. దీంతో వీల్‌చైర్‌కు పరిమితమైన శ్రీనివాస్ గత ఆరేళ్లుగా వికలాంగ పింఛన్ కోసం అధికారుల చుట్టూ తిరుగుతున్నాడు. మద్దెపల్లికి మంగళవారం వచ్చిన ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డిని బాధితుడు శ్రీనివాస్ భార్య, కుమార్తె, కొడుకుతో కలిసి మొర వినిపించుకున్నాడు. సాంకేతిక లోపంతో సదరం ధ్రువీకరణ పత్రంలో వయసు ముద్రణ కాకపోవడంతో ఫించన్ రావడం లేదని, ఫించన్ వచ్చేలా చేస్తామని అధికారులు ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు.